ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 17.05.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల పర్యటన నిమిత్తం ఈరోజు స్వీడన్‌లోని గోథెన్‌బర్గ్ చేరుకుంటారు. ఆ దేశ ప్రధానమంత్రితో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు.
2. ఒకే దేశం - ఒకే ఎన్నికల బిల్లుపై ఏర్పాటు చేసిన సంయుక్త పార్లమెంటరీ కమిటీ నిన్న బెంగళూరులో రాజకీయ పార్టీలు, న్యాయ నిపుణులతో విస్తృతమైన సంప్రదింపులు జరిపింది.
3. మహారాష్ట్రలో వామపక్ష తీవ్రవాదానికి వ్యతిరేకంగా చేపట్టిన 'ఆపరేషన్ అంతిమ్ ప్రహార్' లో ఎనిమిది మంది మావోయిస్టులు అరెస్టు అయ్యారు.
4. ఐపీఎల్ క్రికెట్‌లో భాగంగా నిన్న రాత్రి కోల్‌కతాలో జరిగిన మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు, గుజరాత్ టైటాన్స్ జట్టుపై 29 పరుగుల తేడాతో విజయం సాధించింది.

-------------------------

**REV. PM - SWEDEN**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల పర్యటన నిమిత్తం ఈరోజు స్వీడన్‌లోని గోథెన్‌బర్గ్ చేరుకుంటారు. భారత్, స్వీడన్ ల మధ్య ద్వైపాక్షిక సంబంధాల సమగ్ర సమీక్షతో పాటు.. హరిత పరివర్తన, కృత్రిమ మేధ, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు, స్టార్టప్‌లు, రక్షణ, అంతరిక్షం, వాతావరణ మార్పులు, పరస్పర ప్రజా సంబంధాలలో సహకారాన్ని పెంపొందించుకోవడానికి, ద్వైపాక్షిక వాణిజ్యాన్ని విస్తరించుకోవడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ - స్వీడన్ ప్రధానమంత్రి ఉల్ఫ్ క్రిస్టెర్సన్‌తో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. ఇరు దేశాల ప్రధానమంత్రులు 'యూరోపియన్ రౌండ్ టేబుల్ ఫర్ ఇండస్ట్రీ'ని ఉద్దేశించి ప్రసంగిస్తారు. 2026

జనవరిలో చారిత్రాత్మక 'భారత్-యూరోపియన్ యూనియన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం అమలులోకి వచ్చిన తర్వాత మోదీ ఐరోపా ఖండంలో పర్యటించడం ఇదే మొదటిసారి.

**NSD**

--------------------

**PM COMMUNITY EVENT - NETHERLAND**

భౌగోళిక అంతరాయల పరిష్కారానికి విశ్వసనీయ, పారదర్శక భవిష్యత్ సరఫరా సంసిద్ధతకు భారత్, నెదర్లాండ్ దేశాలు కలిసి మెలిసి పని చేస్తున్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఐదు దేశాల పర్యటనలో భాగంగా నిన్న  నెదర్లాండ్స్ లోని హెగ్ లో జరిగిన ఒక సమావేశంలో మాట్లాడుతూ మోదీ.... అంతర్జాతీయంగా కోవిడ్ -19 మహమ్మారి, దేశాల మధ్య ఘర్షణలు, ఉత్పన్నమవుతున్న ఇంధన సంక్షోభం వంటి అసాధారణ సవాళ్లను ప్రపంచం ఎదుర్కొంటున్నదని చెప్పారు.

**S/B – PM MODI**

**NSD**

--------------------

**JPC - ONOE BILL**

ఒకే దేశం - ఒకే ఎన్నికల బిల్లుపై ఏర్పాటు చేసిన సంయుక్త పార్లమెంటరీ కమిటీ నిన్న బెంగళూరులో రాజకీయ పార్టీలు, న్యాయ నిపుణులతో విస్తృతమైన సంప్రదింపులు జరిపింది.

సమావేశం అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడిన జేపీసీ చైర్మన్ పి.పి. చౌదరి.. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్, మాజీ ముఖ్యమంత్రి వీరప్ప మొయిలీలతో పాటు బీజేపీ, ఇతర పార్టీల ప్రతినిధులు పార్లమెంట్ ద్వారా జేపీసీకి పంపబడిన ఈ బిల్లుపై తమ అభిప్రాయాలను సమర్పించారని తెలియజేశారు. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాలు, అవిశ్వాస తీర్మానాలు, రాష్ట్రపతి పాలన వంటి వివిధ అంశాలపై ఎదురయ్యే సవాళ్లను పరిష్కరించేందుకు వివిధ రాష్ట్రాల పర్యటనల ద్వారా ఆయా వర్గాల అభ్యంతరాలను, సిఫార్సులను జేపీసీ సేకరిస్తోందని ఆయన చెప్పారు. ఎన్నికలను ఒకేసారి నిర్వహించడానికి

కొన్ని రాష్ట్రాల అసెంబ్లీలను నిర్ణీత గడువు కంటే ముందే రద్దు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

**NSD**

--------------------

**HC - RG KAR CASE**

పశ్చిమ బెంగాల్, కోల్ కత్తాలోని ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజ్ అత్యాచారం, హత్య కేసు విచారణను కలకత్తా హైకోర్టుకు చెందిన జస్టిస్ శంపా సర్కార్, జస్టిస్ తీర్థంకర్ ఘోష్‌లతో కూడిన డివిజన్ బెంచ్ చేపట్టనుంది. అంతకుముందు, మే 11న జస్టిస్ రాజా శేఖర్ మంథా, జస్టిస్ రాయ్ చటోపాధ్యాయలు ఈ కేసు విచారణ నుండి తప్పుకున్నారు.

ఈ కేసులో ఏకైక నిందితుడిగా తేలిన సంజయ్ రాయ్‌కు 2025 జనవరిలో కోర్టు జీవిత ఖైదు విధించింది. ప్రస్తుతం ఈ కేసును సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (CBI) విచారిస్తుండగా, నిందితుడికి మరణశిక్ష విధించాలని సీబీఐ డిమాండ్ చేస్తోంది. మరోవైపు తాను నిర్దోషినంటూ, తనను విడుదల చేయాలని సంజయ్ రాయ్ కోర్టును వేడుకున్నాడు.

మరణించిన వైద్యురాలి తల్లిదండ్రులు ఈ కేసులో - మాజీ TMC ఎమ్మెల్యే నిర్మల్ ఘోష్, సంజీబ్ ముఖోపాధ్యాయ, అప్పటి ఘోలా పోలీస్ స్టేషన్ ఆఫీసర్ ఇన్ ఛార్జ్ లను అరెస్ట్ చేయాలని అభ్యర్థించారు. వైద్యురాలి మృతదేహానికి రెండవసారి పోస్ట్ మార్టం నిర్వహించకుండా ఈ ముగ్గురు వ్యక్తులు అడ్డుకున్నారని, అలాగే సరైన నిబంధనలు, విధానాలను పాటించకుండా మృతదేహాన్ని అత్యంత వేగంగా దహనం చేశారని బాధితురాలి తల్లిదండ్రులు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు.

**NSD**

--------------------

**MAHARASHTRA; 8 MAOISTS ARRESTED**

మహారాష్ట్రలో వామపక్ష తీవ్రవాదానికి వ్యతిరేకంగా చేపట్టిన 'ఆపరేషన్ అంతిమ్ ప్రహార్' లో గడ్చిరోలి పోలీసులు, CRPF బలగాలు – నిర్వహించిన ఆపరేషన్‌లో ఎనిమిది మంది మావోయిస్టులను అరెస్టు చేశారు. ఐదుగురు సీనియర్ మావోయిస్టు నాయకులు

లొంగిపోయారు. వీరి వద్ద నుంచి భారీ ఎత్తున ఆయుధాలు, మందుగుండు సామాగ్రి, నగదును స్వాధీనం చేసుకున్నారు. అరెస్టయిన ఈ కేడర్లపై మహారాష్ట్ర ప్రభుత్వం గతంలో 64 లక్షల రివార్డును ప్రకటించింది.

**NSD**

**--------------------**

**PUTIN VISIT - CHINA**

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ బీజింగ్ లో వచ్చే వారం జరపనున్న రెండు రోజుల పర్యటన సందర్భంగా చైనా నాయకుడు షి జిన్ పింగ్ తో సమావేశమవుతారు. ఈ నెల 19, 20 తేదీల్లో పుతిన్ పర్యటన ఉంటుందని క్రెమ్లిన్ ఒక ప్రకటనలో తెలిపింది. అదే సందర్భంలో 2001 నాటి సైనో రష్యాన్ ట్రిటి ఆఫ్ ఫ్రెండ్షిప్ 25వ వార్సికోత్సవం ఉంటుందని పేర్కొంది. పలు కీలక ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలు ఆర్థిక సహకారంపై ఇద్దరు నేతల మధ్య చర్చ జరుగుతుందని వివరించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనా అధ్యక్షుడు షీతో వాణిజ్యం, అమెరికా ఇజ్రాయెల్, ఇరాన్ తో జరుపుతున్న యుద్ధంపై చర్చించిన 24 గంటల్లోపే రష్యా అధ్యక్షుని పర్యటన అంశం వెల్లడైంది.

**NSD**

**--------------------**

**IPL CRICKET**

ఐపీఎల్ క్రికెట్లో భాగంగా నిన్న రాత్రి కోల్కతాలోని ఈడెన్ గార్డెన్స్ లో జరిగిన మ్యాచ్లో కోల్కతా నైట్ రైడర్స్ జట్టు, గుజరాత్ టైటాన్స్ జట్టుపై 29 పరుగుల తేడాతో విజయం సాధించింది. టాస్ గెలిచిన గుజరాత్ టైటాన్స్ ఫీల్డింగ్ ఎంచుకోవడంతో.. మొదట బ్యాటింగ్ చేసిన కోల్కతా నైట్ రైడర్స్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 247 పరుగులు చేసింది. 248 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన గుజరాత్ టైటాన్స్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 218 పరుగులు మాత్రమే చేయగలిగింది.

కాగా ఈరోజు మధ్యాహ్నం 3 గంటల 30 నిమిషాలకు ధర్మశాలలోని హిమాచల్ ప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ స్టేడియంలో జరిగే మ్యాచ్ లో  పంజాబ్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు తలపడతాయి.

రాత్రి 7 గంటల 30 నిమిషాలకు ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జరిగే మరో మ్యాచ్ లో  ఢిల్లీ క్యాపిటల్స్, రాజస్థాన్ రాయల్స్ జట్లు తలపడుతాయి.

**NSD**

--------------------

**EVE IMD- WEATHER**

అండమాన్ నికోబార్ దీవులు, పశ్చిమ బెంగాల్, సిక్కిం రాష్ట్రాల్లో  ఈరోజు భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంటూ భారత వాతావరణ శాఖ **'ఆరెంజ్ అలర్ట్'** జారీ చేసింది. కేరళం, మాహె, లక్షద్వీప్, కర్ణాటక,... తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్ ఈశాన్య భారతంలోని కొన్ని ప్రాంతాలలో కూడా ఇటువంటి పరిస్థితులే ఉంటాయని పేర్కొంది. రాబోయే రెండు నుండి మూడు రోజుల పాటు బీహార్, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, మధ్య మహారాష్ట్ర, మరాఠ్వాడా, ఒడిశా, రాయలసీమ, ఆంధ్రప్రదేశ్, కొంకణ్, గోవా, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లలో ఉరుములు, మెరుపులు బలమైన గాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. కాగా, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, విదర్భ ప్రాంతాలలో **వడగాల్పులు** వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది.

**NSD**

--------------------

**SHUKLA MP-II**

**17.05.2026**

**REV. PM - SWEDEN**

Prime Minister Narendra Modi will reach Gothenburg today on a two-day visit to Sweden, marking a historic milestone in the deepening alliance

between New Delhi and Stockholm. **Mr Modi will hold bilateral talks with his Swedish counterpart Ulf Kristersson to review the entire gamut of bilateral relations and explore new avenues of cooperation to enhance bilateral trade as well as collaboration in green transition, AI, emerging technologies, startups, resilient supply chains, defence, space, climate action and people-to-people ties. The two Prime Ministers will also address the European Round Table for Industry, a leading pan-European business leaders forum, along with President of the European Commission Ursula von der Leyen.**

This engagement represents the third leg of the Prime Minister's broader European tour and his first visit to the continent since the landmark India-European Union Free Trade Agreement (FTA) took effect in January 2026. This journey is designed to review bilateral relations and explore cooperation in an era of rapid technological shifts and complex geopolitical challenges. The visit follows a high-growth trajectory in economic engagement, with bilateral trade reaching a record 7.75 billion US Dollars in 2025 and Swedish FDI into India totalling 2.825 billion dollars between 2000 and 2025. This foundation was laid during the Prime Minister's 2018 visit, which led to the Joint Innovation Partnership for a Sustainable Future. More from our correspondent:

**V/C- *Sakshi Singh***

***Sweden, one of the world's most innovative economies, finds a natural synergy with India's digital talent pool. Currently, over 280 Swedish companies operate in India, while 75 Indian firms have established themselves in Sweden. A unique highlight of the visit is the joint address by the Prime Ministers to the European Round Table for Industry alongside the European Commission President.***

***Defense and security cooperation have evolved into a central pillar, moving toward industrial integration. This relationship is anchored in a 2009 defense cooperation agreement and a 2019 General Security Agreement. Industrial trust is exemplified by the Swedish major establishing a fully owned production facility in Haryana under 'Make in India.' Such investments drive local employment and capacity building.***

***Collaboration in Artificial Intelligence (AI) and emerging technologies provides the bedrock of this partnership. Future***

***cooperation prioritizes AI, digitalization, and the Internet of Things. Furthermore, the two nations are collaborating on space exploration, with the Swedish Institute of Space Physics providing instruments for ISRO's Venus Orbiter Mission.***

***The green energy transition is central to the bilateral agenda. A standout success is the LeadIT initiative, launched in 2019 to guide heavy industries toward a low-carbon economy. At COP28, the two Prime Ministers launched LeadIT 2.0 (2024-2026), emphasizing technology transfer and the Industry Transition Platform to mobilize technical support.***

***In conclusion, the Prime Minister's visit to Gothenburg links historical trust with future-ready goals. By focusing on green transition, AI, and defense integration, India and Sweden are providing a model for north-south cooperation in a period of global uncertainty. The synergy between the India-EU FTA, the LeadIT initiative, and industrial defense integration ensures this relationship remains a defining pillar of the global landscape.<><><>***

*CB/*Sakshi Singh, Gothenburg, Sweden,MAIL/0434

**SHUKLA** **MP-I**
**17.05.2026**

**JPC - ONOE BILL**

The Joint Parliamentary Committee on One Nation One Election Bill held extensive consultations in Bengaluru with political parties, legal fraternity and civil society yesterday. Briefing media persons, the Chairman of the Committee, P P Chaudhary informed that Karnataka Deputy Chief Minister D K Shivakumar, former Chief Minister Veerappa Moily and representatives from BJP and other parties presented their views on One Nation One Election Bill referred to JPC by the Parliament. He emphasised that objections and recommendations are being collected by the JPC during their visits to different states. On challenges posed by the proposal, he said that synchronising elections will need to prematurely dissolve a few state Assemblies and resolve issues arising out of anti defection laws, no confidence motion and President rule. He informed that frequent elections

are not in national interest as it impacts development due to election code of conduct, hampers Economic activities, adversely impacts tourism apart from impacting the education department, Banks and related wings of the Government.

**CB/Sudhindra/Bengaluru/MAIL/0443**

**SHUKLA MP-II 17.05.2026**

**IPL CRICKET**

In IPL Cricket, hosts Kolkata Knight Riders (KKR) defeated Gujarat Titans (GT) by 29 runs at Eden Gardens in Kolkata last night, to keep their playoff hopes alive. Chasing a target of 248 runs, Gujarat Titans made 218 runs for the loss of four wickets in the stipulated twenty overs. For Gujarat Titans, skipper Shubman Gill with 85 runs was the top scorer while Sai Sudharsan made unbeaten 53 runs and Jos Buttler scored 57 runs. For Kolkata Knight Riders, Sunil Narine took two wickets while Saurabh Dubey and Cameron Green claimed a wicket each. Sunil Narine was declared Player of the Match. Earlier, put in to bat, Kolkata Knight Riders posted a mammoth score of 247 runs for the loss of two wickets in the stipulated 20 overs. Opener Finn Allen smashed a stunning 93 runs, while Angkrish Raghuvanshi hammered 82 runs and Cameron Green made 52 runs. Earlier, Gujarat Titans won the toss and elected to field. The victory prevents Gujarat Titans from sealing their playoffs qualification.

In today's fixture, Punjab Kings will take on Royal Challengers Bengaluru at the Himachal Pradesh Cricket Association Stadium in Dharamsala. The match is scheduled to begin at 3:30 PM. In another match, Delhi Capitals will face Rajasthan Royals at the Arun Jaitley Stadium in Delhi. The match will begin at 7:30 PM.

**CB/CRICBUZZ/041**

**SHUKLA MP-I 17.05.2026**

**HC - RG KAR CASE**

The RG Kar Medical College rape and murder case will be heard by the division bench of Justice Shampa Sarkar and Justice Tirthankar Ghosh of the Calcutta High Court. Earlier, Justice Raja Shekhar Mantha and Justice Rai Chattopadhyay recused themselves from the case on May 11th.

Sanjay Roy, the lone convicted in this case was sentenced to life imprisonment in January 2025. The case is under the investigation of the Central Bureau of Investigation (CBI) which demanded death sentence

where as Sanjay Roy pleaded for his release. The victim's parents has sought another investigation into this case. The parents of the deceased doctor filed a case at the Sealdah court in Kolkata in which they appealed for arrest of former TMC MLA Nirmal Ghosh, Sanjib Mukhopadhyay and the then Officer in Charge of the Ghola Police station. The victim's parents complained the three persons obstructed the second time post mortem of the body of the doctor and cremated the body in haste without following proper procedures.

**CB/Kalyan Laha/Kolkata/MAIL/0440**

**TAPAN EP-I 16.05.2026**

**EVE IMD- WEATHER**

India Meteorological Department (IMD) has issued an orange alert for heavy rainfall over Andaman and Nicobar Islands, Sub Himalayan West Bengal and Sikkim for tomorrow. Similar conditions will prevail over Keralam, Mahe, Lakshadweep, South Interior Karnataka, Tamil Nadu, Puducherry, Karaikal and Parts of North Eastern Region for tomorrow.

According to IMD, thunderstorms accompanied with lightning and gusty winds over Bihar, Chhattisgarh, Jharkhand, Madhya Maharashtra, Marathwada, Odisha and Rayalaseema, Coastal Andhra Pradesh, Konkan, Goa, Telangana, Himachal Pradesh and Uttarakhand for next two to three days. The weather agency has predicted heat wave conditions in Madhya Pradesh, Rajasthan, Uttar Pradesh and Vidarbha for tomorrow.

IMD has said squally wind is likely to prevail along and off south Somalia coast. Similar conditions are expected over Gulf of Mannar, adjoining Comorin area, many parts of south Bay of Bengal, most parts of eastcentral Bay of Bengal, adjoining parts of westcentral & northeast Bay of Bengal, along and off Myanmar coast, over Andaman Sea till Monday.

**<><>ARZOO/ISHANI/1944 HRS**

**JEETENDRA NP-I 12.05.2026**

**MAHARASHTRA; 8 MAOISTS ARRESTED**

In Maharashtra, Gadchiroli Police and CRPF have arrested eight Maoists and secured the surrender of five senior Maoist cadres during 'Operation Antim Prahar' against Left Wing Extremism. The eight arrested Maoists include two Divisional Committee Members (DVCMs) and two Platoon Party Committee Members (PPCMs). During the operations,

security forces seized 51 firearms, including LMGs, AK-47 rifles, SLRs, INSAS rifles, .303 rifles, 12-bore guns, BGL launchers, detonators, live cartridges and Maoist material. Police also recovered ₹65.34 lakh in cash allegedly hidden for future attacks on security forces.The Maharashtra government had announced a combined reward of ₹64 lakh for the arrested cadres. In a parallel development on May 16, five senior Maoists surrendered before Gadchiroli Police and CRPF.Police stated that the Maoists chose to surrender due to sustained anti-Maoist operations, the government's rehabilitation policy and frustration with violent underground life.

**ANI/0145HRS**